


# నవభూమి వరంగల్

అనుబంధం

10 మార్చి ,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### గోదావరి జలాలు విడుదల చేసి

# రైతులను ఆదుకోవాలి



**బచ్చన్నపేట. నవభూమి, :** బచ్చన్నపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో యాసంగి పంటకు నీరు అందక వరి పంటలు ఎండిపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఆందోళన పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలకు వెంటనే సాగునీరు అందించాలని స్థానిక చౌరస్తాలో వివిధ గ్రామాల రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాల నుంచి బచ్చన్నపేట మండలం గోదావరి జలాలతో సస్యశ్యామలమైందన్నారు. గత సంవత్సరాల మాదిరిగానే బచ్చన్నపేట మండలానికి గోదావరి నీళ్లు వస్తాయని ఉద్దేశంతో ప్రతి రైతు తన పొలంలో వరి పంట వేశారన్నారు.పంట పొట్ట దశకు రాగానే భూగర్భ జలాలు అడుగున పడడంతో పంట పొలాలకు నీరు సరిపోక రైతులు ఇబ్బంది పడుతున్నారు. గోదావరి జలాల కోసం రైతన్నలు ఎదురు చూడగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపు, మాపు వస్తాయని మోసపు మాటలు చెప్పడంతో వారిని నమ్మి రైతన్నలు అధిక పెట్టుబడిపెట్టి పంటలు వేశారన్నారు. ఇప్పటికైనా సాగునీటి సౌకర్యం కల్పించి అలాగే ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు పందిపిల్లి సిద్ధిరామిరెడ్డి, గంగం సతీష్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ పులిగిల పూర్ణచందర్, సిద్దిరాంరెడ్డి, నరెడ్ల బాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మొహమ్మద్ షబ్బీర్ అహ్మద్, కవ్వం కర్ణకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు పడిగల మున్నా, దస్తగిరి, అజీమ్, కొండి వెంకట్ రెడ్డి, మూసిని రాజు, మధు, దుర్గ ప్రసాద్ రెడ్డి, చెట్టే రాములు, జూకంటి కిష్టయ్య, నరసి రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శిద్దారెడ్డి, కైసర్, నీల మురళీ, వినయ్ పాల్గొన్నారు

### యువతచెడు వ్యసనాలకు

# బానిస కావొద్దు..

భీమదేవరపల్లి, **నవభూమి,** : యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వంగర ఎస్సై దివ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ పంచాయతీ పరిధిలోని కరీంబాద్‌లో శనివారం రాత్రి జాగృతి పోలీస్ కళాజాత నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ , గుట్కా తదితర మత్తు పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుందని వివరించారు. ఎవరైనా గంజాయి సేవించిన, గుట్కా అమ్మిన 8712584473 కు సమాచారం అందించాలని చెప్పారు. నేటి రోజుల్లో సైబర్ క్రైమ్స్ బాగా జరుగుతున్నాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బాధితులు ఉంటే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. అనంతరం డయల్ 100, బాల్య వివాహాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు, విద్యా ప్రాధాన్యత, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల సంక్షేమం తదితర సామాజిక అంశాలపై కళాకారులు తమ ఆటపాటలు, నాటకాల ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం నాగమణి, విలియం వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, శ్రీనివాస్, విక్రం రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### మైనర్ బాలిక కిడ్నాప్ కేసును

# ఛేదించిన కాటారం పోలీసులు

- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్,వారి వద్ద నుండి సెల్ ఫోన్,కార్ సీజ్
- కిడ్నాప్ కేసును ఆరు గంటల్లో చేదించిన పోలీసులు
- సీసీ కెమెరాల ఆధారంగా కిడ్నాపర్లను పట్టుకున్న పోలీసులు



**కాటారం,మార్చి 9 నవభూమి ప్రతినిధి**శనివారం రోజున కాటారం మండల కేంద్రంలో కారులో మైనర్ బాలికను ఇద్దరు వ్యక్తులు అపహరించుకొని పోయినారనీ బాలిక తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కాటారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి,సీఐ నాగర్జున రావు ల ఆదేశానుసారం ఎస్ఐ అభినవ్ అద్వర్యంలో రెండు టీం లను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వార కారుని గుర్తించి హైవే మీద వున్న పోలీసు స్టేషన్ లను అప్రమత్తం చేసి,టెక్నాలజీ ఉపయోగించి కిడ్నప్ చేసిన వారిని తొర్రూరు పోలీసుల సహాయంతో పట్టుకోగా అందులో కిడ్నాప్ గురైన మైనర్ బాలికతో పాటు ఇంకో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. వెంటనే వారిని అదుపు లోని తీసుకొని విచారించగ ఏ1.పొల్ల వేణు.తండ్రి: సత్యనారాయణ ,20 సంవత్సరాలు ,కులం యాదవ్,మల్కాపురం గ్రామం, చింతలపాలెం మండలం సూర్యపేట జిల్లా అని తెలిపి తనకు ఆ మైనర్ అమ్మాయి ఇన్ స్టాగ్రాం ద్వారా పరిచయం అని తెలిపి మైనర్ అమ్మాయి కిడ్నాప్ చేసుకొని పోయి పెళ్లి చేసుకుందా%శీ% అని మాయ మాటలు చెప్పి కారులో ఎక్కించుకొని తీసుకుపోతున్నానని తెలిపినాడనీ తెలిపారు. మరొక వ్యక్తి ఏ2.పొన్న దిశాంత్ ఏ నాగరాజు తండ్రి బాలమల్లు,19 సంవత్సరాలు, కులం గౌడ్,మిర్యాల గ్రామం నూతకల్ మండలం సూర్యాపేట జిల్లా అని తెలిపినాడు.తన స్నేహితుడు పొల్ల వేణు కోసం తీసుకుపోయే అమ్మాయి మైనరని తెలిసి కూడా తనకు సహకరించవచ్చినాడని తెలిపినాడు.వారి వద్ద నుండి టీఎస్ 06 యుసి 8468 గల కారు మరియు ఒక సెల్ ఫోన్ను సీజ్ చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ నాగార్జున రావు మాట్లాడుతూ మైనర్ బాలికల విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే వారిపై నిర్భయ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపినాడు.అదే విధంగా సోషల్ మీడియా లో ఇష్టాను సారంగా అసత్య ప్రచారం,రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపినారు. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించి గంటల వ్యవధిలో కేసుని ఛేదించిన సీఐ నాగార్జున రావు, ఎస్ఐ అభినవ్ తో పాటు ఐటీ కోర్ పిసి వేణు, సైబర్ వింగ్ పిసి స్వామిగౌడ్,కాటారం పోలీస్ స్టేషన్ సిబ్బంది పిసి జంపన్న,పిసి లక్ష్మిరాజ్,పిసి లవన్,హెూంగార్డ్ తిరుపతి,దబ్ల్యూపిసి రజిని లను,కేసు చేదించిన మిగతా సిబ్బందిని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అభినందించారు.



## ఆదర్శలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### అన్ని రంగాల్లో మహిళలు మహిళా శక్తిని చాటాలి

### కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి





**కాటారం,మార్చి 9 నవభూమి ప్రతినిధి:**మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రత్యేకతను చాటాలని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు.శనివారం రోజు మండలకేంద్రంలోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి డిఎస్పీ దంపతులు ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు. ఆదర్శ పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందిన మహిళలను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందు కెళ్లి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనిసూచించారు. నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకొని రాణిస్తే మహిళా అభ్యున్నతి సాధ్యమవు తుందన్నారు.అనంతరం మహిళలకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.అందరితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.మహిళా శక్తిని చాటేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ అధినేత జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కడప ప్రతిష్ఠ

**కాటారం,మార్చి 9 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడ గ్రామంలో గౌడ సంఘం వారి ఆద్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి ప్రధాన దర్వాజ ( కడప) ను వేద పండితుల మంత్రొచ్చనల మధ్య ఆదివారం ఉదయం ప్రతిష్ఠ చేసారు.గ్రామం లోని గౌడ కులస్తులందరూ దర్వాజ పెట్టుట కార్యక్రమంలో పాల్గొని రేణుక ఎల్లమ్మ తల్లి కి మొక్కులు తీర్చు కున్నారు.దర్వాజ ప్రతిష్ట అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మారగొని రాజబాపు గౌడ్, వైస్ చైర్మన్ మార్క రవీందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కారెంగుల వెంకట్రాజం గౌడ్,కోశాధికారి బుర్రి సుధాకర్ గౌడ్, సలహాదారులు మారగోని గణపతి గౌడ్,మాధాసు అంజయ్య గౌడ్,చీటూరి మహేష్ గౌడ్,బొడిగే వెంకన్న గౌడ్,మారగోని సంతోష్ గౌడ్,కమిటీ సభ్యులు,గౌడ కులస్తులు,గ్రామ ప్రజలు,మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా మూడవ మహాసభలను

# విజయవంతం చేయండి

- మండల కేంద్రంలో జిల్లా 3వ మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి,కుడుమేత సరస్వతి



**కాటారం,మార్చి 9 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో ఆదివారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి, కుడుమేత సరస్వతి, మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ప్రజల ఆశలు అడి ఆశలైన వేళ మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసంతెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసిందని,ఇప్పటికి చేస్తూనే ఉందని ఆవిర్భావ నుండి తెలంగాణ ప్రజా ఫ్రంట్ దోపిడి పీడన లేని ప్రజాస్వామిక తెలంగాణపై మహ నీయుల ఆశయ సాధనకై ప్రజల పక్షాన పోరాడు తుంది అని అన్నారు.ఎన్నో పోరాటాలతో త్యాగాల తో సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలు లేవి నెరవేర లేదని,రాష్ట్రంలో ఎన్ని జెండాలు మారిన ఎవరు అధికారంలోకి వచ్చిన తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బడ బూర్జవా దదారులకు తాకట్టు పెట్టి తమ గడుపు తున్నారన్నారు. ప్రశ్నించే గొంతు లపై కొత్త కొత్త చట్టాలు ప్రయోగిస్తూ ప్రశ్నించే గొంతులను లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ పరిస్థితుల్లో విడత ప్రజలంతా ఏకమై అన్ని రకాల దోపిడి పీడన అణిచివేత అక్రమాలు అన్యాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక తెలంగాణకై ఉద్యమించాలి అని పేర్కొన్నారు.కులమత లింగ వివక్షల వ్యత్యాసాలు లేని సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించడం ద్వారానే తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరుతాయనీ అన్నారు.ఈ దశలో అడుగులు వేద్దాం అందరం సమాన అవకాశాలతో జీవించే సమాజం కోసం పోరాడుదాం నూతన సమాజాన్ని నిర్మించుకుందాం అని పేర్కొన్నారు.ఈ సందర్భం లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడో మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు కార్మికులు కర్షకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహిళ ప్రజా సంఘాల నాయకురాలు బూడిద లావణ్య,లెంకలపల్లి లక్ష్మి,గన్నారపు మల్లిక,బల్ల సునీత,చింతల రజిత,ఎద్దు పుష్ప,జంబూజి పద్మ తదితరులు పాల్గొన్నారు.

### భూపాలపల్లి ఇల్లందు క్లబ్‌లో ఘనంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింగరేణి సేవా అధ్యక్షురాలు జిఎం సతీమణి సునీతారెడ్డి,జిల్లా సివిల్ జడ్జి జి.అఖిల
- 300 మంది మహిళలను ధ్యానం చేపించిన సీతామహాలక్ష్మి





**మహముత్తారం మార్చి8 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సింగరేణి ఇల్లందు క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిఎం రాజేశ్వర్ రెడ్డి గారి సతీమణి సింగరేణి సేవ అధ్యక్షురాలు సునీత రెడ్డి మరియు భూపాలపల్లి జిల్లా సివిల్ జడ్జి అఖిల గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ... పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో పనిచేస్తున్నారన్నారు. సింగరేణిలో మహిళలు కూడా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. జిల్లా జడ్జి అఖిల గారు మాట్లాడుతూ.. ప్రతి మహిళ ఎదుగుదలకు కుటుంబ సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. తను లాయర్ నుండి జడ్జి అయ్యానని తనకు తన తల్లిదండ్రులతో పాటు భర్త సహకారం ఎంతో ఉందన్నారు.తనే కాకుండా అందరూ మహిళలు ఈ రోజుల్లో అన్ని రంగాల్లో రాణిస్తున్నరని స్త్రీ శక్తి అద్భుత శక్తి అన్నారు. జిల్లా పిరమిడ్ సొసైటీ ఉపాధ్యక్షురాలు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ.. మహిళలు లేకుండా జగత్తు లేదని మహిళలు ప్రకృతి మాతతో సమానం అన్నారు. ప్రస్తుతం ప్రపంచం పితృస్వామ్య యుగం నుండి మాతృ స్వామ్య యుగంలోకి మార్పిడి జరిగి నడుస్తున్నదని తోటి మహిళలంతా ధ్యానం చేస్తూ ధ్యాన జగత్ కు తోడ్పడాలన్నారు. 300 మంది మహిళా సింగరేణి సేవా సభ్యులతో మహిళా దినోత్సవం సందర్భంగా అందర్నీ ధ్యానం చేపిస్తూ ప్రశాంత వాతావరణన్ని కల్పించారు. ధ్యానం చేయడం చాలా సులువైన ప్రక్రియ అని ప్రతి మహిళ ప్రతిరోజు ధ్యానం చేయాలన్నారు. కుటుంబ సమాజ ఒత్తిడీలకు లోను కాకుండా ధ్యానం సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది సింగరేణి మహిళ సేవా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సమాజం కోసం తపన పడే లింగమల్ల శంకరయ్యను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### రాష్ట్ర నేతకాని యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి రాజబాబు



**మహాముత్తారం మార్చి9 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు లింగమల్ల జ్యోతి శంకరయ్యలు పెద్దపల్లి జిల్లా నిట్టూరు గ్రామంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారని అదే పాఠశాలకు చెందిన అగ్రకుల ఉపాధ్యాయుల ఫిర్యాదుతో జిల్లా డిఇఓ గారు శంకరయ్యను సస్పెండ్ చేయడాన్ని నేతకాని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు తీవ్రంగా ఖండించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన లింగమల్ల శంకరయ్య గారు మెరుగైన సమాజం కోసం నిరంతరం తపన పడుతున్న వ్యక్తని అలాంటి వ్యక్తిని కొంతమంది అగ్రకుల ఉపాధ్యాయులు కక్షపూరితంగా ఆయనపై కేసులు పెట్టి సస్పెండ్ చేయడం అగ్రకులాల మూర?త్వానికి నిదర్శనం అన్నారు. నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కక్షపూరిత ఉపాధ్యాయులు ఎస్ రోషన్ కుమార్, ఆర్ వినోద్, కే సమయ్యలు ముగ్గురు కలసి శంకరయ్య భార్య జ్యోతిని భయభ్రాంతులకు గురిచేస్తూ సూటీ, పోటి మాటలతో అవమానాల పాలు చేశారని, తక్షణమే ప్రభుత్వం ఆ ముగ్గురు ఉపాధ్యాయులపై చట్టరీత్యా చర్యలు తీసుకోని విధుల నుండి తొలగించాలని దళిత ఉపాధ్యాయులు అయినా లింగముల జ్యోతి శంకరయ్యలకు న్యాయం చేయాలని సస్పెండ్ అయిన శంకరయ్యను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని రాజబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్ పరిశీలించిన సీపీఎం నాయకులు

**కరీమాబాద్ నవభూమి :** సీపీఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మామునూరు విమానాశ్రయాన్ని(%మీఖుఎబఅబతీ ాఅతీజూశతీ%) సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య మాట్లాడుతూ 1930లో నిజాం కాలంలో ఏర్పాటు కాబడిన మామునూరు విమానాశ్రయాన్ని 1981 వరకు సేవలందించిందని తెలిపారు. ఆనాడు సిర్పూర్ కాగజ్‌నగర్ కాగిత పరిశ్రమ అభివృద్ధికి వరంగల్ లోని ఆజాజాహి మిల్స్ అభివృద్ధికి ఉపయోగపడిందని గుర్తు చేశారు. అనేకమంది ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు పర్యటనలకు ఉపయోగపడి అభివృద్ధికి సహకరించిందని అన్నారు.మధ్యలో కొంత కాలం నిరుపయోగంగా ఉన్న విమానాశ్రయాన్ని ఇప్పుడు మళ్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాని మీద దృష్టి సారించి ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి నిధులు కేటాయించడం మంచి పరిణామం అన్నారు.ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరగడానికి మార్గమవుతుందని తెలిపారు. ప్రభుత్వాలు భూసేకరణకు నిధులు కేటాయించడం శుభ పరిణామమని, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ఎయిర్‌పోర్ట్ ను పూర్తి చేసి రాకపోకలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు, ఆరూరి కుమార్, ఎండీ బషీర్, వలదాసు దుర్గయ్య, యారా ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో దూసుకెళ్తున్న

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్

- ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉంటూ అన్ని కులాల వారికి
- సేవలందిస్తున్న ఏకైక సేవా సంస్థ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్
- భూపాలపల్లిలో వాసవి క్లబ్,కామాక్షి వనిత క్లబ్ ల ప్రారంభోత్సవం,ప్రమాణ స్వీకారం
- ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్









**భూపాలపల్లి,మార్చి 9 నవభూమి ప్రతినిధి:**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థలో ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉంటూ,వివిధ రకాల కులాల వారికి,మతాల వారికి సేవలందిస్తూ సమాజ సేవలో దూసుకెళ్తుందని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్ అన్నారు.గురువారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వాసవి క్లబ్ భూపాలపల్లి, కామాక్షి వనిత క్లబ్ ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.అనంతరం నూతనంగా ఏర్పాటైన కామాక్షి వనిత క్లబ్ బ్యానర్ ను జిల్లా అధికారుల తో కలిసి ప్రారంభించారు.రెండు క్లబ్బుల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు, క్లబ్ సభ్యులతో జిల్లా గవర్నర్ ఇళ్ళందుల కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.వాసవి క్లబ్ భూపాలపల్లి అధ్యక్షులుగా పాలవరపు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా యాంశాని శ్రీనివాస్, కోశాధికారిగా నరేంద్రుల దామోదర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరిని జిల్లా గవర్నర్ ఇళ్లందుల కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే నూతనంగా ఏర్పాటైన కామాక్షి వనిత క్లబ్ భూపాలపల్లి అధ్యక్షురాలిగా కొత్తూరి మాలతి, ప్రధాన కార్యదర్శిగా యాంసాని రేణుక,కోశాధికారి గా రేపాల మాధురి లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారితో జిల్లా గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు.జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్బుల కార్యవర్గం విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతూ,సమాజ సేవలో ముందుంటూ,జిల్లాలో ముందంజలో ఉండాలని సూచించారు.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సూచించిన అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తూ, పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరాడు.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయుటలో వాసవి క్లబ్ లుముందుంటాయని, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు,నోట్ బుక్కులు, స్టడి మెటీరియల్ పంపిణీ,బీదలకు కుట్టు మిషన్ లు,ఆర్థికంగా వెనుక బడిన కుటుంబాలను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు సిరూప అనిల్,అయితు రమేష్ లు మాట్లాడుతూ వాసవి క్లబ్ లు చేసే సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహా సభ నుండి కూడా మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు సిరుప అనిల్, అయిత రమేష్,భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు నరేంద్రుల ధనలక్ష్మి,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్,జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్,జిల్లా సెక్రటరీ లు జైన అర్చన,కుంకుమట్టి వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి బొనగిరివేణుగోపాల్, వైస్ గవర్నర్ లు పుల్లూరి బాల్ మోహన్,ఏళ్లంకి ప్రతీప్,జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుపతి,జిల్లా చైర్మన్ శ్రీ రాం రమేష్,గంప సురేందర్,నూక కృష్ణ,వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం, నూతనంగా ఎన్నికైన క్లబ్బుల అధికారులు,క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన పద్మశాలీలు

**బచ్చన్నపేట నవభూమి :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు మంగళపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ 8 వ మహాసభకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లిలో ఆదివారం జరిగింది. సభకు బచ్చన్నపేట నుండి పద్మశాలి కుల బాంధవులు సుమారు 200 మంది బయలుదేరి వెళ్లారు.కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు గుర్రపు బాలరాజు, బేతి విమల, కృష్ణమూర్తి మచ్చ నరేందర్, వలాల శ్రీనివాస్, గణపురం నాగేష్, బొమ్మ నరసింహులు, వేముల రాములు, కుడికాల లక్ష్మణ్, గణపురం వెంకటేష్, శ్రీరామ్ శ్రీహరి, వేముల నరేష్, గుండ కేశవులు, మల్లిపెద్ది సిద్ధి లింగం, మావిడాల పాండు, తడకపల్లి విఠోభ, అర్చనపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కాటారం,మార్చి 9 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున సాయంత్రం కాటారం ఆర్యవైశ్య మహిళల ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మొదటగా అందరూ ఒకరికొకరు ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ, కేక్ కట్ చేసి,నృత్యాలు చేస్తూ మహిళలంతా కలిసి సందడి చేసారు.ఈ సంధర్భంగా కాటారం మండల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు బచ్చు మధుమతి మాట్లాడుతూ మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక,రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. ఉన్నత భవిష్యత్ కొరకు నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు.ఇంటిని చక్క దిద్దడంలోనే కాకుండా అంతరిక్షం లోనూ విహరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళ లు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కాంగ్రెస్ కార్యకర్త మృతి



**మహాముత్తారం మార్చి9 నవభూమి:** మహాముత్తారం మండలం స్తంభంపల్లి పి.పి గ్రామానికి చెందిన బౌతు రాజు గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇతను కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా అహర్నిశలు కష్టపడుతూ పని చేస్తున్నాడని దుద్దిళ్ల కుటుంబానికి వీరాభిమానని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఇతని మరణంతో స్తంభంపల్లి గ్రామ ప్రజలు దుఃఖానికి లోనయ్యారు. ఇతడు కబడ్డీ ఆటలో మంచి క్రీడాకారుడని తెలియజేశారు. ఇతనిది చాలా పేద కుటుంబమని, రాజుకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదని ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

# రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది

**మహబూబాబాద్ నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. ఇవాళ(సోమవారం) మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు.ఆ పనులను నిలిపివేసింది..పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు.బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.

# ప్రయాణం.. ప్రాణ సంకటం

- గిరిజన గ్రామాల్లో రోడ్లు ధ్వంసం
- పొంచి ఉన్న ప్రమాదాలు
- పట్టించుకునే నాధుడు కరువు
- రోడ్ల పరిస్థితి మెరుగుపడేది ఎప్పుడు

**మహాముత్తారం మార్చి9 నవభూమి:** మహాముత్తారం మండలంలో వివిధ గ్రామాల మధ్య రహదారులు పూర్తిగా దెబ్బతిని రవాణా సౌకర్యానికి ఆటంకం కలగడంతోపాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాముత్తారం నుండి వజినపల్లి వెళ్ళే మార్గంలో రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడి ఈ మార్గంలో కాటారం వెళ్లడానికి ప్రయాణికులు మరియు వాహనదారులు భయపడుతున్నారు. అదేవిధంగా నిమ్మగూడెం నుండి యత్నరం, సింగంపల్లి రోడ్డు మార్గంలో నాసిరకం పనులతో డాంబర్ రోడ్డు వేస్తే మొత్తం పగుల్లు తేలి పనికి రాకుండా పోయింది. మహాముత్తారం మండల కేంద్రంలో స్థూపం దగ్గర నుండి పాత వ్యవసాయ సహకార బ్యాంకు వరకు సిమెంట్ రోడ్డు మొత్తం పగిలి రాళ్లు పైకి తేలి గుంతలు ఏర్పడి వాహనాలు దెబ్బతింటున్నాయి. మహాముత్తారం మండలానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న రెడ్డిపల్లి గ్రామస్తులు ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి దూరం ఎక్కువ అవుతుందని, తక్కువ దూరంలో ఉన్న పోచంపల్లి మెయిన్ రోడ్డు నుండి రెడ్డిపల్లి వరకు డాంబర్ రోడ్డు మంజూరు చేసి ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నారు. అలాగే పోలారం నుండి ఉట్లపల్లి, మీనాజీపేట నుండి బోర్లగూడెం, గండికామారం నుండి చింతలపల్లి, యామనపల్లి నుండి అజంనగర్ వరకు రోడ్లు పూర్తిగా దెబ్బతిని వివిధ గ్రామాల మధ్య రాకపోకలకు ఆటంకం కలుగుతుందని అక్కడక్కడ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మహాముత్తారం మండలంలోని వివిధ గ్రామాల మధ్య రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేసి ప్రజా రవాణాకు సహకరించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





### పాలకుర్తి అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి ఎర్రబెల్లిని

# విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

- పాలకుర్తి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముక్య నాయకులు

**పాలకుర్తి నవభూమి మార్చి 09** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తాజా మాజీ జెడ్పిటిసిలు,ఎంపీపీలు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మరియు జిల్లా మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషితో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందింది.గెలుపు ఓటములు సహజం నియోజకవర్గంలో ఏ గ్రామానికి అయినా వెళ్దాం గతంలో మీరు చేసిన అభివృద్ధి రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి పైన బహిరంగ చర్చకు సిద్ధం.ప్రజల మనిషి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలిచినా ఓడిన ప్రజల కోసమే నిత్యము పనిచేసే నాయకుడు ప్రజలకు 24 గంటలు సేవ చేసే గుణం మా నాయకుడిది,మీ తాటాకు చప్పుళ్ళకు ఉడుత బెదిరింపులకు భయపడే వారు ఇక్కడ ఎవరూ లేరు,మేము ఉద్యమం నుండి కిందిస్థాయి నుండి ఇక్కడి వరకు వచ్చినం కేసులు మాకు కొత్త కాదు,ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా ఇది మీకు మొదటి హెచ్చరిక మాత్రమే.రానున్న రోజుల్లో మీరు గ్రామాలలో తిరిగితే ప్రజలు తరిమి కొడతారు జాగ్రత్త,దమ్ముంటే లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టండి.పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.

ఇక ఆకాశరామన్న ఉత్తరం గురించి మాట్లాడితే.. దమ్ముంటే అధికారం మీ చేతుల్లోనే ఉంది, పోలీసు వ్యవస్థ మీ చేతుల్లోనే ఉంది, విచారణ జరిపించండి మీ పార్టీలోని అంతర్గత విషయాలకు మాకేం సంబంధం,పాలకుర్తి ప్రజలకు మీ గురించి మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ప్రజలందరికీ తెలిసిపోయింది,ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పుస్కూరి శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి పాలకుర్తి,మంగళపల్లి శ్రీనివాసు మాజీ జడ్పీటీసీ తొర్రూరు,గాంధీ నాయక్ టీజీసీసీ మాజీ చైర్మన్,శ్రీరామ్ జ్యోతిర్ మహి సుదీర్ మాజీ జడ్పీటీసీ పెద్దవంగర,రంగు కుమార్ మాజీ జడ్పీటీసీ రాయపర్తి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,పల్లా సుందర్ రాం రెడ్డి,అనిమి రెడ్డి మాజీ ఎంపీపీ రాయపర్తి,తూర్పటి అంజయ్య తొర్రూరు మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,తీగల దయాకర్,నరసింహా నాయక్,పసునూరి నవీన్, సిందే రామోజీ,బొబ్బల అశోక్ రెడ్డి ఎఫ్ఎస్సి చైర్మన్ పాలకుర్తి,పేరం రామ్ కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ తొర్రూరు టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాసు,రాజేష్ నాయక్ ఓయు విద్యార్థి నాయకులు,ముఖ్య నాయకులు చింత రవి,గుగ్గిళ్ళ యాకయ్య,ఎడవెల్లి కృష్ణ,మాచర్ల ఎల్లయ్య,దొంతమల్ల గణేష్,పూస మధు,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ మహేందర్ నాయక్,వెంకట్ నాయక్,సురేష్ నాయక్ నాగరాజు నాయక్,మామిళ్ళ శోభన్ బాబు,వెంకట్ ,పవన్,హరి, నారాయణ,సోషల్ మీడియా నాయకులు,గర్వందుల మల్లేష్,దేశగాని సతీష్,ఎండీ పాష పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత



**వరంగల్, నవభూమి :** మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు.మేము వ్యతిరేకం కాదు.. కానీ: రైతులు ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.%జశీఅస్త్రతీవంం =వజఱవషం%: తనదైన శైలిలో ముందుకు వెళ్తున్న మీనాక్షి నటరాజన్ ..అధికారులను అడ్డుకున్న రైతులు.. నిలిచిన సర్వే కాగా.. తెలంగాణ రెండవ ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఈరోజు భూసేకరణ సర్వే చేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే సర్వేను అడ్డుకునేందుకు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు తరలివచ్చారు. కాసేపటి క్రితమే ఎయిర్ పోర్ట్ భూసేకరణ సర్వేకోసం హనుమకొండ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు అక్కడకు వెళ్లారు. దీంతో అధికారులను రైతులు, మహిళలు నిలదీశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్ లో సంప్రదింపులు జరుపారు. ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది.

## ఆ విషయాలు గుర్తుకు తెచ్చుకుని బండి సంజయ్ ఎమోషనల్




**వరంగల్ నవభూమి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజల పక్షాన, ఉపాధ్యాయుల కోసం ఏనాడైనా ఉద్యమాలు చేశారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తాము ప్రజల కోసం ఉద్యమాలు చేశాం, లాఠీ దెబ్బలు తిన్నామని గుర్తుచేశారు. అయినా బీజేపీకి ప్రజలు ఓట్లు వేయలేదు... ఎన్నికల్లో గెలిపించలేదని చెప్పారు. పేద ప్రజల సమస్యల కోసం ఎందుకు పని చేయాలని బీజేపీ కార్యకర్తలు తమను ప్రశ్నిస్తున్నారని బండి సంజయ్ కుమార్ చెప్పారు.అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ సారి బీజేపీ బలపర్చిన వారికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తే ఏమి వచ్చిందని నిలదీశారు. ఆదివారం బండి సంజయ్ వరంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు, ఇల్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. మరి ఎందుకు కాంగ్రెస్‌కు ఓటు వేస్తున్నారని అడిగారు. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారికే ఓటు వేయాలని.. కొమ్ముకాస్తున్న వారికి ఓటు వేయద్దని అన్నారు. ఓటమి భయంతో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం కోసం వస్తున్నారని చెప్పారు.

### స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ

# వేగవంతం చేయాలి

◆ ప్రతి దరఖాస్తు దారునికి ఎల్ఆర్ఎస్.కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 9** స్థలాల క్రమ బద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతంగా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. ఈసంధఆర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మార్చి31లోగాఎల్ఆర్ఎస్కు దరఖాస్తు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపరచాలన్నారు. మండల కార్యాలయఅధికారులుసమావేశంఏర్పాటు చేసుకొని సిబ్బందికి అవగాహన పరచాలి. గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ ఆదివారం ఎల్ఆర్ఎస్.పై ఆర్డీఓలు ,జిల్లాఅధికారులు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో గూగుల్ మీట్ నిర్వహించి ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన పరిచారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మున్సిపల్వార్డులలోగ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్.ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన పరచాలని తెలిపారు. ఎల్.ఆర్ఎస్ 2020లో 10వేలు చెల్లించిన వారితో పాటు, గతంలో లేఅవుట్ చేసి 10 శాతం ప్లాట్లు విక్రయించుకొగా మిగతా 90 శాతం ప్లాట్లకు మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియ జేయాలని చెప్పారు. మిగిలిన వారు కూడా దరఖాస్తుచేసుకునేవిధంగాప్రోత్సహించాలని,ప్రతిఒక్కఅధికారిభాద్యతతీసుకోవాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బందిని నియమించు కొవాలన్నారు. రుసుము చెల్లించిన దరఖాస్తును మున్సిపల్ వార్డ్ సభ్యులు, పంచాయతీసెక్రెటరీలుపరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు. కలెక్టరేట్లోమండలకార్యాలయాల్లో,జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీల్లో ఎల్ఆర్ఎస్. సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామపంచాయతీ లలో ఫ్లెక్సీ లు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని. వైడ్ పబ్లిసిటీ ఇవ్వాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ పై ట్రాక్టర్లకు మైక్ ఏర్పాటు చేసి ఆడియో రికార్డింగ్ చేయించి విస్తృత ప్రచారం చేయించాలన్నారు. మున్సిపాలిటీ లో బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని, ఫ్లెక్సీ పెట్టాలని, ఎల్ఆర్ఎస్పైసభలుసమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో ఆర్డీఓ లు వెంకన్న, గోపిరామ్, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ అధికారి వీరస్వామి, ఎంపిడివోలు, తహసీల్దార్ లు, పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

### కామాక్షి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**భూపాలపల్లి,మార్చి 9 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వాసవి వనిత కామాక్షి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మొదటగా క్లబ్ సభ్యులందరూ ఒకరికొకరు ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ, కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేస్తూ సందడి చేసారు. అనంతరం వృత్తి రీత్యా ఉత్తమ సేవలు అందించిన పలువురిని గుర్తించి సత్కారం చేసారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కొమురవెల్లి రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ అనుగం కావ్య,గుండ సరిత లను శాలువాలతో సత్కరించి స్వీట్లు పంచుకున్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా ఇంచార్జి శ్రీరామ్ రమేష్ ను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలంతా కలిసి ఆటలు పోటీలు,పాటల పోటీలు నిర్వహిస్తూ ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. మహిళలను ఉద్దేశించి క్లబ్ అధ్యక్షురాలు మాలతిమాట్లాడుతూ మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. ఉన్నత భవిష్యత్ కొరకు నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణించ గలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్క దిద్దడంలోనే కాకుండా అంతరిక్షం లోనూ విహరిస్తున్నారణి అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి యాంసాని రేణుక మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టే లేదని,స్త్రీ లేకపోతే గమనమే లేదని,స్త్రీ లేనిదే సమాజమే లేదు,స్త్రీలు అంటేనే మల్టీ టాలెంటెడ్ పర్సన్స్ అని,మహిళ అంటే అందులోనే అర్థం ఉందని,యం అంటే మల్టీ టాలెంటెడ్ పర్సన్స్ అని,ఏ అంటే యాంబిషన్ అని,ఎచ్ అంటే హ్యూమరస్ అని (చిరునవ్వుతో ఉంటారని) ఐ అంటే ఇన్స్పియర్బుల్ (స్ఫూర్తిదాయకం అని)ఎల్ అంటే లవబుల్ (సమాజాన్ని ప్రేమిస్తారని) ఏ అంటే ఆర్సం (అద్భుతాలు చేయగల వ్యక్తులు) ఈ మొత్తానికి అర్థం బహుముఖ ప్రజ్ఞాశీలురైన స్త్రీలు ఒక ఆశయంతో జీవిస్తూ ఎందరికో స్ఫూర్తి దాయకమై చిరునవ్వుతో ఎలాంటి పని నైనా చేయగలరని అలాంటి స్త్రీలను మనం గౌరవించు కోవటం మన సాంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా ఇంచార్జి శ్రీరాం రమేష్,కామాక్షి వనిత క్లబ్ అధ్యక్షురాలు కొత్తూరు మాలతి,ప్రధాన కార్యదర్శి యాంసాని రేణుక,కోశాధికారి రేపాల మాధురి లతో పాటు క్లబ్ సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



